



# ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్న కాటికల ఓంప్రకాష్

- **ఒకసారి అందరిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా**
- **మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదిం చాలి**
- **పీర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాటికాల ఓంప్రకాష్**


**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కటికల ఓం ప్రకాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారంలో తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాటికల ఓంప్రకాష్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడవాలంటే ఒక చదువుకున్న వ్యక్తి గా పీర్లపల్లి అక్క చెల్లెమ్మాల్లు అన్నతమ్ములు యువత అలోచించి ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని గ్రామాన్ని అభివృద్ధి పథకం లో నడిపించే బాధ్యత తనదే అని పేర్కొన్నారు.గ్రామానికి మీ సేవకునిగా రక్షకుని ఉండి జిల్లాల్లోనే ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి మల్లికార్జున రెడ్డి కృష్ణ రెడ్డి మధుసూదన్ రెడ్డి వినోద్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేటలో మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సత్కార కార్యక్రమం

- **మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 ప్రతినిధి**



అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట గ్రామం మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొన్న సత్కార కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా, మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్ , దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, ఫిషర్ మాన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, వెంకట్, స్వామి, కోరంద రవీందర్ రెడ్డి, బాల్ నర్సు, మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చీకోడ్ 8 వార్డు అభ్యర్థిగా దోసల ఇందిరా శ్రీమాన్

- **వార్డులో ఏ సమస్యలు లేకుండా చూస్తాను**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని పెద్ద చీకోడు ఎనిమిదో వార్డ్ మెంబర్ అభ్యర్థిగా పోటీ బరిలో దోసల ఇందిరా శ్రీమాన్ గారికి వార్డ్ మెంబర్గా గెలిపించాలని కోరుతున్నాం. వార్డులు ఎలాంటి సమస్య లేకుండా చూస్తానని వారు అన్నారు. వార్డ్ మెంబర్ గా గెలిపించి మమ్మల్ని గ్రామపంచాయతీ మెంబర్గా పంపించగలరని కోరారు. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు



# ఎన్నికల నియమావళి నీ పాటించాలి

- **జిల్లా కలెక్టర్ హైమావతి**

**చేర్యాల, డిసెంబర్ 5 (సిద్దిపేట పవర్)**

నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి నీ పాటిస్తూ వేయాలి అని, అధికారులు కూడా వారికి సపోర్ట్ చేయాలి అని జిల్లా కలెక్టర్ హైమావతి దిశా నిర్దేశం చేశారు... శుక్రవారం రోజున ధూళిమిట్ట మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు, కార్యక్రమంలో ధూళిమిట్ట పంచాయతీ కార్యదర్శి రాజు, అధికారులు పాల్గొన్నారు..



# అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన మిరుదొడ్డి ఎస్సై సమత

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 మిరుదొడ్డి**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లు పల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు మిరుదొడ్డి ఎస్సై సమత మల్లుపల్లి గ్రామంలో ఉన్న గరిపల్లి లక్ష్మణ్ ఇంటి వద్ద సోదా నిర్వహించగా అక్కడ 12.39 లీటర్ల మద్యం ను పట్టుకొని స్వాధీనపరుచుకున్నారు. దీనిపై ఎస్ఐ మిరుదొడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. నిందితుని వివరాలు: గరిపల్లి లక్ష్మణ్ తండ్రి అంజయ్య, వయస్సు 45 సంవత్సరాలు, కులం వైశ్య, వృత్తి బిజినెస్, మల్లుపల్లి మిరుదొడ్డి ఎస్ఐ సమత తెలిపారు



# అమ్మ లాంటి ఓటును అమ్ముకోకండి

- **సాంస్కృతిక కవి గాయకులు పిన్నింటి రత్నం**

**చేర్యాల, డిసెంబర్ 5 (సిద్దిపేట పవర్)**



ఓటు విలువ గురించి తెలిపేందుకు కవి, గాయకులు పిన్నింటి రత్నం ఒక గేయాన్ని రచించి విడుదల చేశారు.. ఓటెయ్య కదలిరండి ఓయన్నా ఈ దేశ ప్రగతికండీ భారతరాజ్యాంగము కల్పించే ఓటుహక్కు మనకండీ ఈ దేశపౌరునిగా నీ ఓటు అమ్ముకుంటే చేటయ్య అమ్మలాంటి ఓటును అమ్మొద్దు అది నేరమని తెలుసుకో,,(ఓటేయ్య ) ఐదెండ్ల పాలనకు నీ ఓటు ఆయుదమని మరువకూ ప్రశ్నించే ధైర్యానికే మనఓటు మూలమని తెలుసుకోన్నా,,(ఓటేయ్యా ) పేదోళ్ల ఇండ్లలోన గా పెద్దొళ్ల మేడలోనా కల్పించే రాజ్యాంగమూ సమాన అందరికి ఒకటే ఓటు,,,(ఓటేయ్యా ) కులము మతము లేదయ్యా ఓటును పొందుపరిచే చూడయ్యా మన భారతా ముద్దుబిడ్డా బాబా సాహెబ్ అంబేద్కరూ,,(ఓటేయ్యా ) నీతిగా ఓటువేస్తె నువ్వింకా నిలదీసే హక్కుంటదీ ప్రలోబాలకు లొంగితే నీదింకా బానిస బ్రతుకౌతధీ,,,(ఓటేయ్యా ) అంటూ సాగే ఈ గేయాన్ని త్వరలోనే రికార్డింగ్ చేసి ప్రజలకు ఓటు విలువ గురించి అవగాహన చేస్తానని పిన్నింటి రత్నం తెలిపారు..

# అకలేషియా కార్డియాకు POEMతో 61ఏళ్ల మహిళకు కొత్త జీవితం

- **సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్యుల ఆరుదైన చికిత్స**

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 (సిద్దిపేట పవర్ ) :**




సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం అరుదైన అకలేషియా కార్డియా వ్యాధితో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు ఆధునిక POEM (Per Oral Endoscopic Myotomy) విధానం ద్వారా విజయవంతంగా చికిత్స అందించింది. ఆహారం, ద్రవాలు మింగలేని స్థితికి చేరుకున్న రోగికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో అన్నవాహిక తీవ్రంగా విస్తరించడాన్ని, స్ఫింక్టర్ సడలకపోవడాన్ని వైద్యులు గుర్తించారు.దాంతో వైద్యులు రోగి శరీరంపై ఎలాంటి కోతలు లేకుండా పూర్తిగా ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసిన POEM ప్రక్రియ తరువాత రోగి మరుసటి రోజే ద్రవాలు తీసుకునే స్థితి చేరుకున్నారు. ఆసుపత్రి సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. కృష్ణ గోపాల్ మాట్లాడుతూ...POEM వంటి ఆధునిక పద్ధతులు అన్నవాహిక వ్యాధులకు శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం. మింగడంలో ఇబ్బంది, ఆమ్లత్వం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు అని తెలిపారు. ఆధునిక సాంకేతికత, నైపుణ్యం కలిగిన బృందంతో గ్యాస్ట్రోఎంటరాలజీ రంగంలో మెడికవర్ ఆసుపత్రిలో కొనసాగుతున్న విజయాలను ఆసుపత్రి ప్రతినిధులు వివరించారు.

# సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి ని కలిసిన దుబ్బాక మండల వెంకటగిరి తండా నయా సర్పంచ్ బానోతు రంజా

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 ప్రతినిధి**



దుబ్బాక మండలంలోని వెంకటగిరి తండా నయా సర్పంచ్ గా ఎస్టీ లంబాడి అభ్యర్థి బానోతు రంజాను ఇనాన్మాస్ సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో వారిని సత్కరించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీలకు మద్దతుగా నిలుస్తుందని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అందించిందని వారు తెలిపారు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు రంజా ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ పిఎసిఎస్ డైరెక్టర్ బోయ యాదగిరి 14 వ వార్డు ఇంచార్జ్ తునికి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ సమిట్ లో సామల వేణు మ్యాజిక్ షో..

- **కొమ్ము కోయ, కోటాటం, ఒగ్గు డోలు ప్రదర్శనలు**
- **కీరవాణి సంగీత కచేరి**
- **50 దేశాల నుంచి 2వేల మంది ప్రతినిధుల హాజరు...**

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ):**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లో ప్రముఖ అంతర్జాతీయ మెజీషియన్ సామల వేణు తన ఇంద్రజాల ప్రదర్శనతో అలరించనున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8న ప్రారంభమయ్యే సదస్సులో 90 నిమిషాల పాటు కీరవాణి ప్రత్యేక సంగీత కచేరి కూడ ఉంటుంది. ప్రముఖ వీణా విద్వాంసురాలు పి.జయలక్ష్మీ వీణా కార్యక్రమం, కళా కృష్ణ ఆధ్వర్యంలో పేరిణి నాట్య ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు సామల వేణు తన ప్రదర్శనతో పాటు తెలంగాణ సంప్రదాయ కళారూపాలు ప్రముఖ ఆకర్షణగా నిలవనున్నాయి. ఈనెల 8, 9 తేదీల్లో కళాప్రదర్శనలు జరుగుతాయి. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, కళలను ప్రతిభించించేలా కొమ్ము కోయ, బంజారా కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డోలు మహిళల డప్పులు, బోనాల కోలాటం లాంటి ప్రజా కళారూపాలతో సమిట్ కు వచ్చే అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించనున్నారు. ప్రపంచంలోని 50 దేశాల నుంచి రెండు వేల మంద్రి డెలిగేట్స్ ఈ సమ్మిట్ కు హాజరుకానున్నారు. ఈనెల 10 నుంచి 13 వ తేదీ వరకు ఈ వేడుకలను ప్రజలందరూ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు గ్లోబల్ సమిట్



ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు.

## రెండవ సాధారణ స్థానిక సర్పంచ్ ఎన్నికల సందడి

# గ్రామాలలో జోరుగా కొనసాగుతుంది.

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 మిరుదొడ్డి**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి తో పాటు పలు గ్రామాలలో రోజురోజుకు స్థానిక సర్పంచుల ఎన్నికల పండుగ షురూ అయింది. ఎక్కడ పడితే అక్కడ ఓట్ల కోసం బుజ్జగింపులు దావతులు మండల కేంద్రంలోని గ్రామాలలో నామినేషన్ వేయకముందునుంచే దావతులు మొదలు మొదలు చేశారు నామినేషన్ వేసాక ఇక గ్రామాలలో ఎన్నికల వేడి జోరుగా కొనసాగుతుంది. ప్రజలు ఎటువైపు అన్నది సందేహంలో ప్రతి ఒక్కరూ పదవి కోసం ఆశిస్తున్నారని తప్ప గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వారి అవసరం కోసం ఓటుకు వచ్చి నాలుగు మాటలు చెప్పి అన్ని చేస్తానని అన్ని ఇప్పిస్తానని చెప్పి హామీ ఇచ్చి వెళ్తున్నారా తప్ప ప్రజలకు అర్థమైన రీతిలో ఎవరు కూడా గ్రామ అభివృద్ధి ఎలా ఉండాలి గ్రామంలో గ్రామపంచాయతీకి వెళితే ఎలాంటి సమస్య రాకుండా తమకు చూడాలని వృద్ధులు మహిళలు నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీకి వెళ్లాలంటే భయపడుతున్న ఈ రోజుల్లో ఒక్కసారి నిజమైన నాయకుడు మా ముందుకొచ్చి ఒక హామీ ఇచ్చి మా బాధ్యతలు తీసుకొని నిరుద్యోగులకు వృద్ధులకు మహిళలకు గ్రామంలోని మురికి కాలువలు దోమలు రాకుండా ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా చూస్తానని ఏ ఒక్క సర్పంచ్ అభ్యర్థి కూడా హామీ ఇవ్వడం లేదు. ఇలాంటి సమయంలో ఎవరికి ఓటు వేయాలో అని సందిగ్ధంలో ఓటర్లు ప్రజలు ఉన్నారు.




# గ్రామ అభివృద్ధి యే నా ప్రథమ లక్ష్యం

- **ఆకునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి జంగిటి బిక్షపతి**

**చేర్యాల, డిసెంబర్ 5 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఆకునూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా జంగిటి బిక్షపతి నామినేషన్ దాఖలు చేశారు...ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి యే నా ప్రథమ లక్ష్యంగా ఎన్నికల బరిలో ఉంటున్నాను అని, సర్పంచ్ గా గ్రామ ప్రజలు వారికి సేవ చేసే అవకాశం కల్పిస్తే పార్టీ లకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.. ఇప్పటి వరకు కూడా ఆయన గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు అని, గ్రామంలో కూడా అందరితో ఆప్యాయంగా, సౌమ్యంగా మెదులుతాడు అని గ్రామస్థులు తెలుపుతున్నారు..



# వెంకటగిరి తండా నూతన సర్పంచ్ రంజా సన్మానించిన పిఏసి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ డిసెంబరు 5 ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎలక్షన్లో దుబ్బాక మండలం లోని వెంకటగిరి తండా నుండి సర్పంచ్ గా ఎన్నికైన కో పరేటివ్ డైరెక్టర్ బానోతు రంజా దుబ్బాక మండలం వెంకటగిరి తండా నూతన సర్పంచ్ గాఎన్నికైన బానోతు రంజా నీ వారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి వారినీ శాల్వతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు వనం రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్



దుబ్బాక మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ డైరెక్టర్ బో యాదగిరి లు పాల్గొన్నారు

# బలిదానాలు వద్దు బరి గీసి పోరాడుదాం ..

- **బీసీఐఎఫ్ చైర్మన్, మాజీ ఐఏఎస్ చిరంజీవిలు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ):**



బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహుతికి ప్రయత్నించి, గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందిన సాయి ఈశ్వర్ చారి మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను మాజీ ఐఏఎస్ చిరంజీవులు పరామర్శించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ విద్యార్థులు, నాయకులు ఆత్మహత్యలు చేసుకోకూడదని తమిళనాడు తరహాలో రాజ్యాంగ బద్ధం గా శాంతి ఉద్యమం చేసి హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈశ్వర చారి ఇలాంటి మార్గాన్ని ఎంచుకకోవటం అత్యంత బాధాకరం అని అన్నారు తెలంగాణ సాధన కోసం 1200 మంది పైగా బహుజనులు ప్రాణాలు అర్పించారు ఇలాంటి బాట మనకు అవసరం లేదు .శాంతి యుత పోరాటమే మనకు సరైన మార్గమని ఆయన అన్నారు సాయిశ్వరాచారి ఇలాంటి చర్యలుకు దిగకండి .ప్రాణం విలువైనది పోతే తిరిగి రాదు మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది అది మన ఓటు మన ఆత్మగౌరవం మన రాజకీయ సంకల్పం ద్వారా నిర్మించమవుతుందని చిరంజీవులు అన్నారు ఈ కార్యక్రమం లో బీసీ ,ఎస్సీ,ఎస్టీ జాక్ కన్వీనర్ డాక్టర్ విశారాధన్ మహారాజ్, బిసి పొలిటికల్ ఫ్రెంట్ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్ బిసి ఇంటలెక్చువల్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. అవ్వారు వేణు కుమార్, పిడికిలి రాజు, కేవీగౌడ్, ఆంజనేయులు బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ బైరు శేఖర్ గంగపుత్ర, వీరమల్ల రమేష్ గౌడ్, సిలివేరు నాగరాజు తో పాటు బీసి నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పెరిగిన వీధి కుక్కల బెడద

- **జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ) :**

తెలంగాణలో వీధికుక్కల బెడద మితిమీరిందని, రాష్ట్రవ్యాప్తంగా కుక్కలు మనుషులపై దాడులు, కరవడం, ప్రాణాలు తీసే ఘటనలు పెరుగుతున్నా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కొనసాగుతుందని ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామా రావు ఇమ్మానేని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఈ విషయమై ఎన్ని సార్లు మొట్టికాయలు వేసిన అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడటం లేదన్నారు. రామారావు చేసిన ఫిర్యాదుపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేసింది. వరంగల్ జిల్లాలో ఇటీవల మచ్చాపూర్ వద్ద 24 ఏళ్ల ఆడెపు శివ కుమార్‌పై వీధికుక్కలు దాడి చేయడంతో ఆయన మృతి చెందాడు. రెండు రోజుల క్రితం గీసుకొండ మండలంలోని యెల్లండు గ్రామంలో క్రూర కుక్క ఒకటి విజృంభించి బిల్లా రాజు, పాల యాదగిరి, శేఖర్, శ్రీనివాస్‌లను గాయపరిచింది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను ప్రతివాదిగా పేర్కొన్న రామా రావు, మృతుడి కుటుంబానికి ₹10 లక్షల పరిహారం, గాయపడిన వారికి యోగ్యమైన నష్టం పరిహారం ఇవ్వాలని కమిషన్‌ను అభ్యర్థించారు. కుక్కల బెడదను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సింది



గా కోరారు



## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కోతి దాసు

**చేర్యాల, డిసెంబర్ 5 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో శెట్టే అయ్యాలం కుటుంబాన్ని ఈరోజు పరామర్శించి, వారికి మండల బి.ఆర్.ఎస్ నాయకులు కోతి దాసు 50 కిలోల బియ్యం అందించారు..ఈ సందర్భంగా కోతి దాసు వారు కుటుంబ సభ్యులు అందరూ త్వరగా కోలుకోవాలని, వారికి నా వంతు సాయం చేశానని తెలిపారు..

# జోరుగా ఇంటింటి ప్రచారం ధర్మారం నర్సిములు ముదిరాజ్

- **ధర్మారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్సిములు ముదిరాజ్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్సిములు ముదిరాజ్ బత్తిని మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం లో జోరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధర్మారం అభివృద్ధిలో తనదైన శైలిలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దు తానని అన్నారు. గ్రామ ప్రజలకు అక్క చెల్లెమ్మాలకు యువతకు అన్నతమ్ముళ్లకు ఒక పెద్ద కొడుకుగా గ్రామ సమస్య లు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తనను కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని క్రాంతి కుమార్ దాస్ రాజ్ స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గెలిచినా ఓడిన మీ మధ్యలో ఉంటా

- **కానుగంటి స్వప్న శ్రీనివాస్**

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 మిరుదొడ్డి**







సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిడిదొడ్డి లో పార్టీలకు అతీతంగా కులమాతలకు అతీతంగా మిరుదొడ్డి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచి అభ్యర్థిగా వస్తున్నాము. మిరుదొడ్డిలో గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలు ఏమిటో పూర్తిగా మాకు తెలుసు గ్రామం అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉంది. గ్రామ అభివృద్ధి కోసం సేవకుడిలా పనిచేస్తానని కానుగంటి స్వప్న తెలిపారు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో నెలకొల్పిన సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా యువత ఆలోచించి ఒక్కసారి గ్రామ అభివృద్ధి కోసం ఎవరు తోడ్పడతారు అని ఆలోచించి యువకుల అనుకుంటే సాధించింది ఏమీ లేదు మహిళలకు పూర్తి భద్రత విషయంలో ఎలాంటి విభేదాలు లేకుండా తాను ముందుండి నడిపిస్తానని గ్రామంలో మంచినీటి నుండి మురికి కాలువల వరకు పట్టించుకునే నాధుడు లేక గ్రామాలలో దోమలతో ప్రజలు ఆసుపత్రులు పాలయ్యారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా తాను ముందుండి గ్రామ సేవకుడిగా పని చేస్తానని ఒకసారి గ్రామ ప్రజలందరూ ఆలోచించి అవకాశం ఇస్తే గ్రామానికి సేవ చేయడానికి మాత్రమే నేను సమయం కేటాయిస్తాయినని నిష్పక్కాతంగా హామీ ఇస్తున్నాను గ్రామంలోని అక్కా చెల్లెలు అన్న తమ్ముళ్లు ఒక్కసారి ఆలోచించి కానుగంటి స్వప్న శ్రీనివాస్ అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధిని ఏ విధంగా తీర్చిదిద్దాలో తనకు అవగాహన ఉందని గ్రామ అభివృద్ధిని మెరుగుపరిచేందుకు మీ సహకారం అవసరమని కానుగంటి స్వప్న శ్రీనివాస్ తెలిపారు. తాను ఇప్పటికే రెండుసార్లు జెడ్పిటిసి గా సర్పంచిగా పోటీ చేసి గ్రామంలోని సమస్యలు పైన అవగాహన ఉండడం వలన ముఖ్యంగా గ్రామంలో ఎక్కడైనా సరే మీ తోబుట్టు వలె పిలిస్తే పలుకుతానని శ్రీనివాస్ తెలిపారు. యువకుల అరుదైన టెక్నాలజీతో జిమ్ము వృద్ధులకు మహిళలకు గ్రామపంచాయతీలో ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేస్తానని పూర్తిగా గ్రామ అభివృద్ధి కోసం సేవకుడు కాదు మీకు అందుబాటు ఉంటానని తెలిపారు ఓడిన గెలిచిన మీ మధ్య లోనే ఉంటాను గ్రామ సమస్యల పైన నిరంతరం దృష్టి సారించి మిరుదొడ్డి గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తానని మనస్ఫూర్తిగా మీరు దీవించి సర్పంచ్ గా గెలిపించి మమ్మల్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా మిరుదొడ్డి గ్రామ ప్రజలను కోరుతున్నాను

# నాడు చెప్పాడు నేడు పంపాడు

- **దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు**
- **బి.ఆర్.యస్ నాయకులు గొనెపల్లి సంజీవరెడ్డి**
- **వార్డ్ అధ్యక్షులు దుబ్బాక రవి,కంకణాల దేవయ్య**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ డిసెంబర్ 5 ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ వార్డ్ లో మెప్మా ఆధ్వర్యలో వడ్ల కొనుగోలు కేంద్రాలు రైతులకు వడ్లు జాలి పొసే మొషన్ లేదు రైతులకు ఇబ్బంది అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి . స్థానికి తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవ లక్ష్మి సంజీవరెడ్డి వడ్ల కేంద్రం ఓపింగ్ రోజు చెప్పగానే నేడు వడ్ల జాలి పొసే యంత్రం తక్కువ శ్రమ కలిగించే మిషన్ మా చెల్లాపూర్ పంపించినదుకు కొత్త ప్రభాకర్ అన్న కు ధన్యవాదాలు తెలిపారు. బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి ఈ కార్యకరంలో మెప్మా రేణుక,బి.ఆర్.యస్ వార్డ్ అధ్యక్షులు దుబ్బాక రవి,కంకణాల దేవయ్య,ఆర్పీ రజిత,సమాఖ్య సభ్యులు నీళ్ళు తదితరులు పాల్గొన్నారు

# జంగపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

- **శాలువాలతో ఘన సత్కారం**

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 5 మిరుదొడ్డి**

అక్బర్ పేట-భుంపల్లి మండలం పరిధిలోని జంగపల్లి గ్రామంలో సర్పంచ్ నీ ఏకగ్రీవ ఎన్నిక జరగడంతో గ్రామంలో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా మిరుదొడ్డి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ గుప్తా నూతన సర్పంచ్‌తో పాటు గ్రామ పాలకసిబ్బందిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికపై సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధి వైపు కొత్త దిశలో ప్రయాణం మొదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామని నూతన సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు..



## 9 వార్డు అభ్యర్థిగా గొల్ల కవిత విజయ్ కుమార్

**సిద్దిపేట పవర్ డిసెంబర్5 మిరుదొడ్డి**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో 9వ వార్డు అభ్యర్థిగా గొల్ల కవిత విజయ్ కుమార్ అభ్యర్థిగా 9 వ వార్డు అభివృద్ధి కోసం తొమ్మిదవ వార్డును మిరుదొడ్డిలో అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలోకి వచ్చేందుకు 9వ వార్డు సభ్యులందరూ సహకరించి గొల్ల కవిత విజయ్ కుమార్ ను గెలిపించాలని 9వ వార్డులో ఎన్నో సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా చూస్తున్నాము ఎవరికి చెప్పినా పట్టించుకోలేదు అధికారి కానీ నాయకులు కానీ పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్న తొమ్మిదో వార్డును ఒక్కసారి మాకు అవకాశం ఇస్తే తొమ్మిదో వార్డును అభివృద్ధి దిశలో మురికి కాలువలు కానీ ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా కానీ ముఖ్యంగా యువతకు గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జిమ్ము ను పూర్తి యువతకు ఉదయం పూట సాయంత్రం పూట జమ్మును ఎక్సర్సైజ్ ఏర్పాటు చేస్తానని వృద్ధులకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారి సమస్యలను తీర్చేందుకు మీ ముందుకు వస్తున్నాము కావున మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాను

**సేవలో**

**గొల్ల కవిత విజయ్ కుమార్**



## వార్డు ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వస్తున్నా

- **ఆకునూరు 4 వ వార్డు అభ్యర్థి పోలోజు రవళి మీనుగు హరీష్**

**చేర్యాల, డిసెంబర్ 5 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో 9 వ వార్డు అభ్యర్థిగా పోలోజు రవళి హరీష్ నామినేషన్ వేశారు..ఈ సందర్భంగా 9 వ వార్డు అభివృద్ధి కొరకు మేము పని చేస్తున్నాము అని, వార్డు లో ప్రతీ సమస్యను పార్టీలకు అతీతంగా తీరుస్తామని రవళి హరీష్ తెలిపారు..వార్డు సభ్యులు అందరూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు..